క్లుప్తంగా

నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు



జనావాసాల మధ్య టపాసుల విక్రయ కేంద్రం

పెనుకొండ రూరల్: దీపావళి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా టపాసుల విక్రయాలు జరుపుతున్నారు. గుట్టూరుకు చెందిన వ్యక్తి పెనుకొండలో దుకాణం నిర్వహించేందుకు అనుమతి పొంది, సొంత గ్రామమైన గుట్టూరులో జనావాసాల మధ్య దుకాణం ఏర్పాటు చేశాడు. దీనిపై డీటీ వలీబాషా మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో అనుమతి పత్రంలోతప్పుదొర్లిందన్నారు. భద్రతకు చర్యలు తీసుకుంటామన్నారు.

వేళకు అనుగుణంగా బస్సు నడపండి

మడకశిర: కళాశాలల సమయానికి ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ శనివారం ఆర్టీసీ డీఎం రామసుబ్బయ్యకు అగళి విద్యార్థులు వినతిపత్రాన్ని సమర్పించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఉమేష్‌నాయక్ మట్లాడుతూ వేళకు బస్సు లేకపోవడంతో విద్యార్థులు అగళి మండలంలోని వివిధ గ్రామాల నుంచి మడకశిరకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిపోలో విద్యార్థుల బస్సు పాస్ కౌంటర్‌ను కూడా సక్రమంగా నిర్వహించడం లేదన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు



ఎంపికైన విద్యార్థినులు

రొద్దం: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు పల్లవి, అనూష, అనిత రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ శనివారం తెలిపారు. అనంతపురం జిల్లా కేంద్రంలో అండర్-14 సాఫ్ట్‌బాల్ బాలికల విభాగంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు.

నాడు- నేడు పనుల పరిశీలన

అమరాపురం: హేమావతి పంచాయతీ గుణేహళ్లిపాఠశాలలో జరుగుతున్న నాడు - నేడు పనులను శనివారం ఎంపీపీ ఈరన్న పరిశీలించారు. నాణ్యతతో పనులు చేయడంతోపాటు త్వరగా పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎంపీటీసీ జయరాం ఉన్నారు.

దీపావళి సందడి



మడకశిరలో మట్టి దీపాలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

మడకశిర రూరల్: మండలంలో దీపావళి సందడి మొదలైంది. వేడుకలు ఘనంగా జరుపుకోవడానికి ప్రజలు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాల్లో ప్రజలు బాణసంచాలు, దుస్తుల షాపుల్లో పిల్లలకు కొత్తదుస్తులు కొనుగోలు చేశారు. ఇంటి వద్ద వెలిగించడానికి మహిళలు మట్టి దీపాలను కొనుగోలు చేశారు. దీంతో పట్టణంలో పండుగ సందడి కనిపించింది.

పరిశుభ్రతతో ఆరోగ్యం

పరిగి: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండొచ్చని పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ స్వరూపరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాలలో ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గార్మెంట్స్ వైద్యురాలు డాక్టర్ యాస్మిన్, ఎస్ఓ సువర్ణమ్మ, ఏజీఎం మహేష్, హెచ్‌ఆర్ఎం గంగాధర్ పాల్గొన్నారు.

బాణాసంచా దుకాణాల పరిశీలన



బాణాసంచా దుకాణాలను పరిశీలిస్తున్న ఎస్ఐ

లేపాక్షి: మండల కేంద్రంలోని లేపాక్షి నంది విగ్రహం వెనుక ఏర్పాటు చేసిన బాణా సంచా దుకాణాలను శనివారం ఎస్ఐ గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బాణసంచా విక్రయించాలని, దుకాణాదారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి



చిలమత్తూరు: సంక్షేమ పథకాలపై సర్వే నిర్వహిస్తోన్న నాయకులు



లేపాక్షి: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



పరిగిలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



గుడిబండలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



రొళ్లలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చిలమత్తూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ని ఆశీర్వదించాలని ఎంపీపీ పురుషోత్తమరెడ్డి కోరారు. శనివారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల కన్వీనర్, నాయకులతో కలసి ఆయన మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు హనుమంతరెడ్డి, దివాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శంకర్‌రెడ్డి, నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు..

లేపాక్షి: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లేపాక్షి గ్రామ సచివాలయం-1 కన్వీనర్ నిస్సార్, నరసప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, అశ్వత్థనారాయణ, ఎంపీటీసీలు ఆదినారాయణ, అశ్వత్థప్ప, నాయకులు పాల్గొన్నారు.

పరిగి: నాలుగున్నరేళ్ల కాలంలో ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, ప్రజల మన్ననలు పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని నాయకులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సచివాలయం -1 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీటీసీలు లక్ష్మి, లింగమ్మ, చిక్కన్న, జేసీఎస్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, స్థానిక సచివాలయ కన్వీనర్ రామాంజినేయులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

గుడిబండ: స్థానిక సచివాలయం-1 పరిధిలోని రాజు కాలనీలో శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు, జేసీఎస్ కన్వీనర్ శివకుమార్, జెడ్పీటీసీ భూతరాజు, సచివాలయ కన్వీనర్ అహీషా, ఎంపీటీసీలు, సర్పంచులు, గృహసారథులు పాల్గొన్నారు.

రొళ్ల: స్థానిక సచివాలయం-1 పరిధిలో శనివారం ప్రదేశాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, ఎంపీటీసీ సౌమ్య ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు సమస్యలు తెలుసుకున్నారు. సచివాలయ కన్వీనర్ బసవరాజు, నాయకుడు నాగేంద్ర, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు, ఎం.రాయాపురం వైస్ సర్పంచ్ సీఎం ఘట్ట రవి, తిమ్మరాజు, గృహ సారథులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- 15న సామాజిక బస్సుయాత్రను జయప్రదం చేయండి
- సమన్వయకర్త టీఎన్ దీపిక, నాయకులు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక, చౌలూరు మధుమతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి కోరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం హిందూపురం పట్టణ, రూరల్ మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో ఈ నెల 15న నిర్వహించే 'సామాజిక సాధికార బస్సు యాత్ర' జయప్రదం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు, అభివృద్ధి వివరించడంతోపాటు బీసీ, మైనార్టీ ముస్లిం వర్గాలకు అందించిన సహకారం గుర్తుచేయాలన్నారు. ఇంతవరకు ఏ ప్రభుత్వ పాలనలో జరగనంతగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ప్రయోజనాలు అందించిన తీరును బస్సు యాత్ర సందర్భంగా ప్రజలకు వివరిస్తారన్నారు. బస్సుయాత్రను వైఎస్సార్‌సీపీ పట్టణ, వార్డు, మండల, గ్రామస్థాయి నాయకులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు శివ, నాగేంద్రబాబు, మారుతిరెడ్డి, మల్లికార్జున, ఆసీఫ్‌వుల్లా రోషన్‌అలీ, పార్వతి, రహమత్ బి,నాగేంద్రమ్మ, అయూబ్, మనీ, నాగరాజు, వెంకటేష్ రెడ్డి, పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్, హిందూపురం మండల కన్వీనర్ రాము, జెడ్పీటీసీ నాగభూషణం, సర్పంచ్‌లు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీలు, జేసీఎస్ కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం



సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

మడకశిర: కుంచిటి వక్కలిగలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటారని కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ నళిని పేర్కొన్నారు. ఇంత వరకు ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలో నివసించే కుంచిటి వక్కలిగలను మాత్రమే బీసీ-బీగా గుర్తించి రిజర్వేషన్ ఫలాలను ప్రభుత్వం అందించేది. అయితే సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలోని కుంచిటి వక్కలిగ లందరినీ బీసీ-బీగా గుర్తించి రిజర్వేషన్లు అందేలా జీఓ జారీ చేశారు. ఈనేపథ్యంలో శనివారం మడకశిరలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో కుంచిటి వక్కలిగలను బీసీ-బీగా గుర్తించి ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ రాష్ట్ర వ్యాప్తంగా కుంచిటి వక్కలిగలకు రిజర్వేషన్లను విస్తరించారని తెలిపారు. కుంచిటి వక్కలిగల తరుపున ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడ్, ఎంపీపీ కామరాజు, ఎంపీటీసీ బసవరాజు, స్థానిక నాయకులు మల్లికార్జున,నరసింహమూర్తి, నర్సేగౌడ్, శ్రీరామప్ప, నాగేగౌడ్, తిమ్మప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా టపాసుల విక్రయం

హిందూపురం: దీపావళి పండుగను పురస్కరించుకుని టపాసుల విక్రయాల కోసం స్థానిక ఎంజీఎం గ్రౌండ్‌లో దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది సుమారు 43 షాపులు ఏర్పాటు చేశారు. సీజన్ లైసెన్స్ తీసుకుని పండుగ రెండు మూడు రోజుల వరకు వ్యాపారాలు సాగించడానికి అధికారులు అనుమతులు ఇస్తారు. అయితే తాత్కాలిక లైసెన్సులతో వ్యాపారులు పెద్ద ఎత్తున దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. దుకాణాల్లో కెపాసిటీకి మించి బాణాసంచా నిల్ల చేశారని తెలుస్తోంది. లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించినా బడా దుకాణదారులకే లబ్ధి చేకురుతోందని మిగిలిన వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా పలువురు వ్యాపారులు జీరో వ్యాపారానికి తెరలేపి రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. సరుకుల్లో 25 శాతం మాత్రమే బిల్లులు చూపించి మిగిలిన 75శాతం అనాధికారంగా నిల్వలు చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



చంద్రశేఖర్‌రెడ్డికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక

హిందూపురం: ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) పేద ప్రజలకు వరంగా నిలుస్తోందని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో చిలమత్తూరు మండలానికి చెందిన కొత్తసామలపల్లి చంద్రశేఖర్‌రెడ్డికి సీఎంఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన రూ.4 లక్షల చెక్కును .. ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు. చంద్రశేఖర్‌రెడ్డి ఆరునెలల క్రితం జరిగిన ప్రమాదంలో తలకు బలమైన గాయలై చికిత్సలకు ఎంతో ఖర్చు అయ్యింది. ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక సాయం మంజూరు చేశారన్నారు. సీఎంఆర్‌ఎఫ్ బాధిత కుటుంబానికి చేయూతగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, చిలమత్తూరు మండల ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సానే ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు హనుమంతరెడ్డి, నాయకులు సురేష్ కుమార్, షకీర్, భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటప్ప, నాయముల్లా, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

స్థానిక బాలాజీ సర్కిల్ వద్ద ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం కింద మంజూరైన గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు శనివారం హిందూపురం సమన్వయకర్త టి.ఎస్.దీపిక పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రశాంత్ గౌడ్, ప్రణీత్ గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీఉల్లా, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్ వుల్లా, నాయకులు నాగరాజు, బాలాజీ, లాయర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికపై మేనమామ అఘాయిత్యం

పరిగి: మోదా పంచాయతీ పరిధిలోని ఓ గ్రామంలో 15 ఏళ్ల బాలికపై మేనమామ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక గర్భం దాల్చిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్ఐ నరేంద్ర తెలిపిన మేరకు.. వరుసకు మేనమామ అయిన ఓ వ్యక్తి బాలికతో చనువుగా ఉండేవాడు. ఆమెను మాయమాటలు చెప్పి లైంగికంగా వాడుకున్నాడు. బాలిక గర్భం దాల్చిన విషయం తల్లిదండ్రులకు తెలియగా, వారు వివరాలు ఆరా తీశారు. మేనమామ వల్లే గర్భం దాల్చినట్లు తెలుసుకున్నారు. బాలిక తల్లిదండ్రులు పరిగి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. కాగా నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

ధైర్య సాహసాలకు ప్రతీక 'ఒణికె ఓబవ్వ'

పావగడ: దేశ భక్తురాలు ఒణికె ఓబవ్వ ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిందని హెచ్ఎం వడసలప్ప అభివర్ణించారు. స్థానిక వేంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం నిర్వహించిన ఒణికె ఓబవ్వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ హైదరాలి దాడుల్ని ఒంటి చేత్తో ఎదిరించి చిత్రదుర్గం కోటను సంరక్షించిన వీర వనిత ఒణికె ఓబవ్వను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శత్రు మూకను ఒక్కొక్కరినే ఒణికె(రోకలి) తో దాడి చేసి సంహరించిదన్నారు. ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఒణికె ఓబవ్వ కావలా దారుడి భార్య అయినా అన్నం ఆశ్రయం కల్పించిన రాజు రుణం తీర్చుకోడానికి ధైర్య సాహసాలు ప్రదర్శించి శత్రు సైన్యాన్ని తుద ముట్టించిందన్నారు.

మౌలానా అబుల్ కలాంకు నివాళి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

పెనుకొండ: భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం జరిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు బోయ నరసింహ, నాగలూరుబాబు, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీత, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, ఫరీద్, యాసిన్, శ్రీరాములు, బోయ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: స్థానిక బాలయేసు డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దేశ మొదటి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జియావుల్లా ఖాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం: అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్థానిక ఎంఫ్‌రోడ్డులోని అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జామియా ముతవల్లి నూరుల్లా ఖాన్, మాజీ ముతవల్లి కలీంసాబ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్ ఆసీఫ్‌వుల్లా, అజీజ్‌సాబ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

'మంజునాథ్..నోరు అదుపులో పెట్టుకో'

మడకశిర: టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ నోరు అదుపులో పెట్టుకోవాలని ఎస్సీ సెల్ నాయకులు హెచ్చరించారు. మంజునాథ్ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై చేసిన వ్యాఖ్యలను శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు జయరాజ్, లక్ష్మీనారాయణ, మంజునాథ్, రంగనాథ్ ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గంలోని కొండలు, గుట్టలను కొల్లగొట్టి అక్రమంగా రూ.కోట్లు సంపాదించాడని, ఆయన అక్రమార్జన నీ కళ్లకు కనబడడంలేదా?అని మంజునాథ్‌ను ప్రశ్నించారు. గుండుమల మెప్పుకోసం ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించమని హెచ్చరించారు. ఎమ్మెల్యేను దూషించిన మంజునాథ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ సురేష్‌బాబు, ఎస్ఐ లోకేశ్‌కు వినతి పత్రం వైఎస్సార్‌సీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పుట్టకామప్ప, ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, స్థానిక నాయకులు జయరాజ్, మంజునాథ్, లక్ష్మీనారాయణ, రంగనాథ్, నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

గుడిబండ: ఎమ్మెల్యే తిప్పేస్వామిపై టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, అమరాపురం మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎస్సీ సెల్ కన్వీనర్ రమేష్, జిల్లా ఎస్సీ సెల్ నేత జేకే నరసింహమూర్తి హెచ్చరించారు. శనివారం టీడీపీ నేత మంజునాథ్ వ్యాఖ్యలను ఖండించారు. నాయకులు కదురప్ప, రఘు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు



వెంకటమ్మనహళ్లిలో జ్యోతులు మోస్తున్న మహిళలు

పావగడ: తాలూకాలోని వెంకటమ్మనహళ్లి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. వాల్మీకి యువకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. తొలుత వాల్మీకి చిత్రపటాన్ని చౌడేశ్వరి ఆలయం వద్ద ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా వందలాది మంది వాల్మీకి మహిళలు జ్యోతులు మోశారు. తప్పెట్లు, డ్రమ్ముల వాద్యానికి యువకులు గంతు లేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులు వడ్ల శ్రీనివాస్, వడ్ల గోపాల్, కామయ్య, యువ నాయకులు శబరి గిరీశ్, భార్గవ పాల్గొన్నారు.

రొళ్ల: రత్నగిరి గ్రామంలో శనివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఆలయ పక్కనున్న వాల్మీకి విగ్రహానికి పూలతో అలంకరణ చేసి విశేష పూజలు చేశారు. వాల్మీకి మహిళలు బియ్యం పిండితో చేసిన జ్యోతులను మేళతాళాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి విగ్రహం వద్ద సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నరంగప్ప, వాల్మీకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మాజీ కౌన్సిలర్ మృతికి సంతాపం

హిందూపురం: పట్టణంలోని మోడల్‌కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు షేక్ సాహెరాబాను తల్లి, మాజీ కౌన్సిలర్ ఫాతిమా అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తరలివెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహయకార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, కౌన్సిలర్ శివ, నాయకులు నాగరాజు, ఫరూక్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

హిందూపురం టౌన్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని హిందూపురం డిపో నుంచి ప్రతి ఆదివారం అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శనివారం తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు హిందూపురం నుంచి బస్సు బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. గిరి ప్రదక్షిణ, స్వామి దర్శనం అనంతరం అదే రోజు సాయంత్రం బయలుదేరి మంగళవారం ఉదయం 6 గంటలకు హిందూపురం చేరుతుందన్నారు. ఒకరికి చార్జీ రూ.1320 అని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే స్థానిక డిపో నుంచి ప్రతి ఆదివారం ఉదయం 5 గంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరి కోటిలింగాలను సందర్శించి, అక్కడి నుంచి చిక్కబళ్లాపురంలోని ఈశా ఫౌండేషన్ సందర్శించుకుని రాత్రికి హిందూపురం చేరుతుందన్నారు. ఒకరికి చార్జీ రూ.600 మాత్రమేనని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మెళవాయి గోవిందరెడ్డికి సన్మానం

పావగడ: మడకశిర మండలం మెళవాయి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు మెళవాయి గోవిందరెడ్డిని ఆంధ్ర గడినాడు కన్నడ సాహిత్య పరిషత్ పదాధికారులు ఆయన స్వగృహంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడినాడు కసాప అధ్యక్షుడు అంజన్ కుమార్ మాట్లాడుతూ న్యాయశాస్త్రం లో మెలకువలు తెలిసిన మెళవాయి గోవిందరెడ్డి సామాజిక సేవలు అమోఘమన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో భారతీయుల స్వేచ్ఛకోసం పోరాడిన సమరయోధుడని కొనియాడారు. మైసూరు మహారాజుల కాలంలో కన్నడ భాష అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు. గడినాడు కసాప ట్రెజరర్ జయశంకర్, సంఘటనా కార్యదర్శి నిరంజన్, తిప్పేస్వామి, రాజేశ్,సత్య లోకేశ్, కేశవ చంద్ర దాస్, నాగేనహళ్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ ట్యాలెంట్ టెస్ట్

పెనుకొండ: పట్టణంలో జేవీవీ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి చెకుముకి ట్యాలెంట్ పరీక్ష శనివారం నిర్వహించారు. పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం మండలాలకు చెందిన 1,877 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పరీక్ష రాశారు. నిర్వాహకులు నబీ, హరి, ఇమ్రాన్‌బాషా పర్యవేక్షణలో పరీక్ష జరిగింది.

గొర్రెల షెడ్ల పరిశీలన

చిలమత్తూరు: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో శనివారం వెటర్నరీశాఖ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ప్యాపిలి వెటర్నరీ శాఖ ఏడీ శ్రీనివాసరెడ్డి బీసీ కాలనీలో గొర్రెల పెంపకందారులు వేసుకున్న షెడ్‌లను పరిశీలించారు. అనంతరం గొర్రెల పెంపకంలో మెలకువలు, బ్యాంకులిచ్చే సబ్సిడీ రుణాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక వెటర్నరీ వైద్యుడు పురుషోత్తమరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాళ్లపల్లిలో తీరిన నీటి సమస్య

గుడిబండ: రాళ్లపల్లిలో తాగునీటి సమస్య తీరింది. గ్రామంలో నీటి సమస్యను సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సురేష్ తదితరులు ఎమ్మెల్యే తిప్పేస్వామి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం బోరుబావి తవ్వగా పుష్కలంగా నీరు లభించింది. వైస్ సర్పంచ్ నారాయణప్ప, నాయకులు నాగరాజు, క్యాతప్ప, రమేష్, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

గోరంట్ల: మండలంలోని గుంతపల్లి సమీపంలో పుట్టపర్తి - గోరంట్ల ప్రధాన రహదారిపై శనివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గుంతపల్లికి చెందిన సుధాకర్‌రెడ్డి, జానకీరాం, కల్లితండాకు చెందిన లోకేష్ నాయక్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ముగ్గురినీ స్థానికులు గోరంట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సుధాకరరెడ్డి, జానకీరాం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తీసుకెళ్లారు. లోకేష్ నాయక్‌ను 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.